మంగళవారం 12 సెప్టెంబర్ 2023 5 అనంతపురం

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

# గడువులోపు అర్జీలకు పరిష్కారం

## కలెక్టర్ ఎం.గౌతమి

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌లను పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించి, గడువులోపు వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌లను గడువు తీరకముందే పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ బియాండ్ ఎస్ఎల్ఎలోకి రాకుండా చూసుకోవాలన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని, అర్జీదారులతో మాట్లాడి సంతప్తి చెందేలా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. పెండింగ్ ఉన్న అర్జీలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ రీఓపెన్ కాకుండా చూసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ ఎలా పరిష్కరించాలి, ఎండార్స్మెంట్ ఏ విధంగా ఇవ్వాలి, తదితర అంశాలపై సోమ, మంగళవారాల్లో డివిజన్ వారిగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఒ గాయత్రీ దేవి, ఆర్డీవో మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, పిఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో నిరన తెలుపుతున్న టిడిపి

- కొనసాగిన నిరసనలు
- తెలుగుదేశం నేతల అరెస్టులు, గృహ నిర్బంధాలు
- తెరుచుకోని ప్రయివేటు పాఠశాలలు

# టిడిపి బంద్ పాక్షికం

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుసుగుదేశం పార్టీ సోమవారం తలపెట్టిన బంద్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాక్షికంగా జరిగింది. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు యథావిధిగా నడిచాయి. ఆర్టీసీ సబస్సులను అడ్డుకునేందుకు ఉదయమే తెలుగుదేశం, జనసేన నాయకులు ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. దీంతో ఆర్టీసీ బస్సులు యథావిధిగా నడిచాయి. తెలుగుదేశం పార్టీ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం రాత్రి నుంచే పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్య నాయకులపై నిఘా పెట్టారు. వారిని ఉదయం నుంచే గృహ నిర్బంధం చేశారు. ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు మాత్రం ఉదయం నుంచే వీధుల్లోకి వచ్చారు. ప్రధాన కూడళ్లలో నిరసనలు సైతం చేపట్టారు. పోలీసులు వీరిని అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. కదిరిలో ఆర్టీసి బస్సును అడ్డుకునే క్రమంలో ఒక బస్సు అద్దం పగిలింది. తక్కిన చోట పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదాలతోనే నడిచింది.

**పెద్దఎత్తున కొనసాగిన అరెస్టులు**

బంద్ నేపథ్యంలో తెలుగుదేశం, జనసేన నాయకులను పెద్దఎత్తున అరెస్టులు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు వేల మంది వరకు అరెస్టు అయ్యి ఉంటారన్నది అంచనా. అన్ని ప్రధాన కేంద్రాలతోపాటు, మండల కేంద్రాల్లోనూ నిరసనలు జరిగాయి. పెనుకొండ వద్ద జాతీయ రహదారి 44పై టిడిపి నాయకులు నిరసనలు చేపట్టారు. తనకల్లులో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతపురం నగరంలో ఆర్టీసీ బస్టాండు వద్ద బస్సులను అడ్డుకునేందుక టిడిపి, జనసేన నాయకులు ప్రయత్నించారు. వారిని అరెస్టు చేసి అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. బుక్కరాయసముద్రం వద్ద పెద్దఎత్తున టిడిపి నాయకులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మాజీ మంత్రి పరిటాల సునీతను వెంకటాపురంలో గృహ నిర్బంధం చేయగా తప్పించుకుని బంద్‌లో పాల్గొనేందుకు వెలుతుండగా నసనకోట వద్ద అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పరిటాల శ్రీరామ్ కూడా ఇంటి గోడదూకి వెనుకవైపు నుంచి పోలీసు నిర్బంధం నుంచి తప్పించుకుని నిరసనలో పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో గాండ్లపెంట వద్ద నిరసనలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కందికుంట వెంకటప్రసాద్, పెనుకొండలో బికె.పార్థసారధి, సవితమ్మలను అరెస్టు చేశారు. మడకశిరలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సీ ఈరన్నలను గృహ నిర్బంధం చేశారు. అనంతపురం జిల్లాలోనూ ముఖ్య నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

**బంద్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన డిఐజి అమ్మిరెడ్డి**

తెలుగుదేశం పార్టీ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి ఘటనలూ చోటు చేసుకోకుండా ఉండేలా పోలీసులు చర్యలు చేపట్టారు. బంద్ జరుగుతున్న తీరును డిఐజి అమ్మిరెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతపురం నగరంలో ఆయన పర్యటించారు. బంద్ ప్రభావం పెద్దగా లేదని, అన్ని సవ్యంగా నడుస్తున్నట్టు ఆయన టవర్‌క్లాక్ సమీపంలో కలిసిన మీడియా ప్రతినిధులతో చెప్పారు. ముందస్తు చర్యలు తీసుకోవడంతో సజావుగా జరిగినట్టు తెలిపారు.

ఉరవకొండలో టిడిపి, జనసేన నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

### కాలవ శ్రీనివాసులుకు అస్వస్థత

టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సోమవారం నాడు అస్వస్థతకు గురయ్యారు. చంద్రబాబు నాయుడుతోపాటు ఆయన నంద్యాల నుంచి ఉన్నారు. రెండు రోజులుగా ఆయన వెంట ఉంటూ నిద్రాహారాల్లేకుండా ఉన్నారు. ఈ తరుణంలో సోమవారం ఉదయం ఆయన విజయవాడలోనే అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను రమేష్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు సమాచారం.

### హక్కులను కాలరాయడం అప్రజాస్వామికం : సిపిఎం

రాష్ట్రంలో నిరసనలు కూడా తెలియజేయనీకుండా పోలీసులతో ప్రభుత్వం అడ్డుకుంటూ నిరసన తెలిపే హక్కులను కాలరాయడం అప్రజాస్వామికంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టులకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన రాష్ట్ర బంద్ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యంలో సరికావన్నారు. నిరసనలు తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. నిర్బందాలు, అరెస్టులను సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తుంటే నిర్భంధాలు ప్రయోగించడం అమానుషంగా ఉందన్నారు. అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మట్టి వినాయకుడి ప్రతిమలే మేలు

## జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం' పోస్టర్లు విడుదల చేస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో 'పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం' అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా, పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాల్సుందన్నారు. చెరువులు, జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గింపు, లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలన్నారు. విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. రసాయనాలు వినియోగిస్తే నీటి కాలుష్యానికి దారితీస్తాయన్నారు. రెవెన్యూ, మున్సిపల్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖలు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రీ దేవి, ఆర్డీవో మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఎపిపిసిబి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పివి.కిషోర్ రెడ్డి, ఎపిపిసిబి ఎఈఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### ప్రభుత్వ తీరుతోనే

# యాడికి సొసైటీ ఉద్యోగి మృతి

**ప్రజాశక్తి-అనంతపురం**

యాడికి కోఆపరేటివ్ సొసైటీ ఉద్యోగి విజయభాస్కర్ మృతి బాధాకరం అని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ విమర్శించారు. సొసైటీ ఉద్యోగి విజయభాస్కర్ మృతికి సిఐటియు జిల్లా కమిటీ ప్రగాఢ సోమవారం నాడు సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కోఆపరేటీవ్ సొసైటీలు)ల్లో 350 మంది కార్యనిర్వహణ అధికారులు పని చేస్తున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వేతనాల రాకపోవడంతో ఉద్యోగుల కుటుంబాలు పోషణ కష్టంగా మారిందన్నారు. తక్కువ తేనాలతో పని చేస్తున్నారని, ఇచ్చే వేతనాలు కూడా సంవత్సరాల తరబడి బకాయి పెట్టడంతో తీవ్ర ఆందోళనలకు ఉద్యోగులు గురవుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో యాడికి సొసైటీ ఉద్యోగి విజయభాస్కర్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరాడన్నారు. చికిత్సలు చేయించుకునేందుకు డబ్బులు లేకతీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ కుటుంబం అప్పులు చేసి మరీ వైద్యం చికిత్సలు అందించారని తెలిపారు. ఆరోగ్యంగా కోలుకోలేని స్థితిలో విజయభాస్కర్ మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర సమస్యల్లో నెట్టివేయబడ్డారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతోనే విజయభాస్కర్ అనారోగ్యానికి గురై మృతి చెందాడన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యగా సిఐటియు భావిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి సొసైటీ ఉద్యోగులకు బకాయి వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సహకార బ్యాంక్ సిఇఒ రాంప్రసాద్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నేతల సిఫార్సుల మేరకు కొన్ని సొసైటీలకు నిధులు మంజూరు చేస్తూ మిగతా బ్యాంక్‌లకు నిధులు ఇవ్వడం లేదన్నారు. సిఇఒ వైఖరి మార్చుకుని అన్ని సొసైటీలకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మృతి చెందిన విజయభాస్కర్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రజాధనం లూటీ చేస్తే ఎవరికైనా శిక్ష తప్పదు

## విప్ కాపు రామచంద్రారెడ్డి

**ప్రజాశక్తి-రాయదుర్గం**

ప్రజాధనం లూటీ చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని.. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుతో నిరూపితం అయిందని విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు కక్షపూరితం కాదన్నారు. ఇది వైసిపి విజయం కాదని, ప్రజా విజయంగా భావించాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. ప్రజాధనం లూటి సాక్ష్యాధారాలతో నిరూపితం అయిందని, అయితే దొంగ అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందన్నారు. చంద్రబాబు తప్పు చేసి అడ్డంగా ఇరుక్కుని అన్ని సాక్ష్యాధారాలతో ఉన్నప్పటికీ అతడి తరపు లాయర్లు అడ్డంగా వాదిస్తున్నట్లు చెప్పారు. సీమెన్స్ సంస్థతో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని ఆ సంస్థ స్పష్టం చేసిందన్నారు. అందులో పనిచేసే ఒక వ్యక్తితో ఒప్పందం తీసుకుని బినామీ సంస్థల పేరిట నిధులు మళ్లించి నిధులు డ్రా చేసినట్లు వెల్లడైందన్నారు. సిమెన్స్ వాణిజ్య సంస్థ కాగా 90 శాతం గ్రాంటును ఆ సంస్థ ఎందుకు ఇస్తుందన్నారు. చంద్రబాబు నమ్మకద్రోహి అని, తాను చేసిన ప్రమాణాన్ని, రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారన్నారు. చంద్రబాబు న్యాయవాదుల వాదనలు సాక్షాలు ఆధారాల ముందు నిలవలేదన్నారు. బాబు స్వయంగా వాదించుకున్నా ఎలాంటి ఫలితం ఉండదన్నారు. ఆయన టెక్నికల్ రీజన్ పేరిట కేసు మళ్లించేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. హెలిక్యాప్టర్‌లో జైలుకు తీసుకెళ్తామంటే.. వద్దు చంపుతారని భయం వ్యక్తం చేయడంతోపాటు రోడ్డుపై తీసుకెళ్తే హంగామా చేయవచ్చని, పబ్లిసిటీ పొందవచ్చని టిడిపి నేతల ఆలోచన అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసేందుకు గవర్నర్ అనుమతి అక్కర్లేదన్నారు. చంద్రబాబు ప్రజాధనాన్ని లూటీ చేసిన మాట వాస్తవమని, ఆధారాలు ఉన్నాయని, తప్పు చేస్తే చర్య తప్పదని అందులో భాగమే చంద్రబాబు అరెస్టు అన్నారు. ప్రజలు చంద్రబాబు మనస్తత్వాన్ని గుర్తించాలన్నారు. గతంలో ఓటుకు నోటు కేసులో కేసీఆర్ కాళ్ల పట్టుకుని తెలంగాణ రాష్ట్రం వదిలి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారన్నారు. జయలలిత, లాలూప్రసాద్ మాదిరి చంద్రబాబు కూడా తన శేష జీవితాన్ని జైలులోనే గడపాల్సి ఉందని ఎద్దేవా చేశారు. ఆయనపై ఉన్న కేసులు పరిష్కరించేలోగా ఆయన చావు తప్పదన్నారు. ఇప్పటికైనా టిడిపి కార్యకర్తలు చంద్రబాబు తప్పుడు మాటలు విని మోసపోకుండా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాయదుర్గం పురపాలక సంఘ అధ్యక్షులు పోరాళు శిల్ప, ఉపాధ్యక్షులు వలిబాషా, శ్రీనివాస్‌యాదవ్, మాజీ అధ్యక్షులు గౌని ఉపేంద్రరెడ్డి, జడ్పిటిసి మహేష్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, రాయదుర్గం పట్టణ కన్వీనర్ ముస్తాక్, గుమ్మగట్ట మండల కన్వీనర్ మంజునాథ, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

పారిశుధ్యం పనులను పరిశీలిస్తున్న మేయర్ మహమ్మద్ వసీం

# పారిశుధ్యం మెరుగుకు చర్యలు

## మేయర్ మహమ్మద్ వసీం

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

నగరంలోని మురుగు కాలువల్లో పూడికతీతతో పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. సోమవారం నగరంలోని 38వ డివిజన్ పరిధిలో చేపట్టిన పూడికతీత పనులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని కాలువల్లో పూడికతీత పనులపై దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా నగరంలో రోడ్లు, డ్రెయినేజీల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రాధాన్యత క్రమంలో డ్రెయినేజీల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు ఎక్కువగా ఎన్నో ఏళ్లుగా కాలువల్లో పూర్తిస్థాయిలో పూడికతీత చేపట్టలేదని ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నేడు బాల్యవివాహాల నివారణపై అవగాహన

**పుట్లూరు :** మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో చైల్డ్ మ్యారేజ్‌పై సోమవారం అవగాహన కల్పించనున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పుట్లూరు, యల్లనూరు, పెద్దపప్పూరు, యాడికి, మండలాలకు చెందిన అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

# శరీర దానంతో వైద్య విద్యార్థులకు విజ్ఞానం

## వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆరేపల్లి శ్రీదేవి

**ప్రజాశక్తి అనంతపురం**

శరీర దానం వల్ల వైద్య విద్యార్థుల్లో జ్ఞానాన్ని సమపార్థం చేసే వీలు ఉంటుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు. అనంతపురానికి చెందిన సి.ఓబులమ్మ (64) మృతదేహాన్ని తన భర్త సి.వెంకటదాస్ మెడికల్ కళాశాలలోని అనాటమీ విభాగానికి అందిస్తూ వీలునామా రాసి ప్రిన్సిపాల్ శ్రీదేవి, అనాటమీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు సమక్షంలో సోమవారం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మట్లాడుతూ మన దేహం మట్టిలో కలిసిపోయే కంటే వైద్య విద్యార్థులు మానవ అంతర్నిర్మాణ శాస్త్రాన్ని చదువుకోవడానికి అందిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. మనిషి శారీరక నిర్మాణం ఏ విధంగా ఉంది అన్న విషయాన్ని ప్రథమ సంవత్సరంలో వైద్య విద్యార్థులు శవాల అవయవాలను శోధించే ప్రక్రియలో తెలుసుకుంటారన్నారు. అత్యంత మానవత్వం, గొప్ప ముందుచూపు, సానుకూల దృక్పథం ఉన్నవారే ఇలాంటి వాటిని చేస్తారని తెలిపారు. సి.వెంకటదాస్ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యుల కోరిక మేరకు తన అర్ధాంగి మృతదేహాన్ని వైద్య విద్యార్థుల జ్ఞానం కోసం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ కెఎల్.సుబ్రమణ్యం, షారోన్ సోనియా, అనాటమీ అధ్యాపకులు పునర్జీవన్ కుమార్, డాక్టర్ బోనాల శహజీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవికి వీలునామాను అందజేస్తున్న వెంకటదాస్

# భవిష్యత్తు ఎలక్ట్రిక్ వాహనాలదే..

## జెఎన్‌టియు రెక్టార్ ఎం.విజయకుమార్

**ప్రజాశక్తి-అనంతపురం**

రాబోయే కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియెగం ప్రముఖ భూమిక పోషిస్తుందని జెఎన్‌టియు ఎం.విజయకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాలులో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ పవర్ కన్వర్ట్ ఆఫ్ ఎలాక్ట్రిక్స్ వెహికిల్స్' అనే అంశంపై ఐదురోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాన్ని రెక్టార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వెహికల్ రన్నింగ్ ధర తక్కువగా ఉంటుందని, బ్యాటరీ మేనేజ్‌మెంట్‌పై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. అధ్యాపకులు ఇలాంటి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకుని విద్యార్థులకు పంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి హైదరాబాద్ బి.రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ బి.ఈశ్వర్‌రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ జె.శ్రీనివాసులు, ఎం.అంకారావు, డైరెక్టర్లు పి.సుజాత, ఆర్.కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.రామశేఖర్‌రెడ్డి, కళాశాల విభాగ అధిపతులు ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, కె.ఎఫ్.భారతి, కలికిరి ఇఇఇ విభాగం అధిపతి బి.జితేంద్రగౌడ్, శ్రీధర్, వి.శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు రెక్టార్ ఎం.విజయకుమార్

# విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి

## మంత్రి ఉషశ్రీచరణ్

**ప్రజాశక్తి-కళ్యాణదుర్గం**

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బాలికల వసతి గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన 1000 లీటర్ల శుద్ధ జలప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులన్న విషయాన్ని గుర్తించి సిఎం జగనన్న విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తీసుకొచ్చిన అమ్మఒడి పథకం దేశమంతా మెచ్చుకునే గొప్ప పథకం అన్నారు. అలాగే విద్యాదీవెన పథకం ద్వారా ఎంతోమంది గ్రామీణ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి www.prajasakti.com



# కొనసాగిన నిరసనలు

## జిల్లాలో టిడిపి బంద్ పాక్షికం - టిడిపి, జనసేన పార్టీ నేతల అరెస్టు, విడుదల

ఆత్మకూరులో బంద్ చేయిస్తున్న టిడిపి నాయకులు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌లను నిరసిస్తూ టిడిపి నాయకులు నిర్వహించిన రాష్ట్ర బంద్ నేపథ్యంలో జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో నిరసన జ్వాలలు రగిలాయి. టిడిపి నేతలు రోడ్లపై టైర్లు కాల్చి నిరసన తెలిపారు. టిడిపి అనంతపురం నియోజకవర్గం ఇన్‌చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాలతో నాయకులు, కార్యకర్తలు బంద్ చేపట్టారు. ఉదయమే జాతీయ రహదారిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు చేరుకుని రోడ్డుపై బైఠాయించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూతబడ్డాయి. కొన్ని షాపులు తెరవడంతో నాయకులు వెళ్లి బంద్ చేయించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టైన వారిలో టిడిపి నగర అధ్యక్షులు మారుతీకుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాజారావు, డిష్ నాగరాజు, నటేష్‌చౌదరి, జానకి, వసుందర, ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు బంగి నాగ, క్రిస్టియన్ విభాగం నాయకులు స్వామిదాస్, నాయకులు సుజాతమ్మ, ధనుంజయ నాయుడు, రామాంజినేయులు ఉన్నారు. కాగా టిడిపి చేపట్టిన బంద్‌కు మద్దతుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను దిగ్బంధించారు. దీంతో బస్సుల రాకపోకలు ఆగిపోయాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్న వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బైఠాయించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జనసేన నాయకులు, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో జనసేన నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకే ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శిలు సంజీవరాయుడు, రాపా ధనుంజయ్, జయమ్మ, అవుకు విజయ్‌కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్‌బాషా, కార్యదర్శులు కుమ్మర మురళి, విశ్వనాథ్, అంజి, వెంకటరమణ, ఆకుల అశోక్, నాయకులు హిద్దూ, నజీమ్, నౌషాద్, చాందు, నాగరాజు, వంశీ, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత ఉన్నారు.

కాగా బంద్‌కు బయలుదేరుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జె.ఎల్.మురళీధర్‌తోపాటు సీనియర్ నాయకులు సద్దల చెనప్ప, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీనరసింహా, ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వి.జి.మణి, తదితరులను పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. వీరితోపాటు జనసేన నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్, కె.ఎల్.చోటు, తెలుగుయువత నాయకులు పవన్, అనిల్‌నాయుడు, సునీల్‌రాయల్, అంకే గంగాద్రి, జనసైనికులు ఆకుల ప్రసాద్, జూటూరు మధు, జయకృష్ణ, వాల్మీకి సుధాకర్‌ను అరెస్టు చేసి అనంతపురం 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**బుక్కరాయసముద్రం :** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ జడ్పీటిసి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సిఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ సోమవారం ఉరవకొండలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ముందుగా టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు కవిత హోటల్ సర్కిల్‌కు చేరుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హరినాథ్, ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఉరవకొండలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో భాగంగా మండల కేంద్రంలోని రోడ్డుపై టిడిపి నాయకులు బైఠాయించారు. ముందుగా ప్రభుత్వ, ప్రయివేటు దుకాణదారులను మూయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఓబుళపతి, వెంకట్‌నారాయణ, మంగళ ఆనంద్, ఉమాపతి, రాందాస్, లక్ష్మీదేవి, బాబా, రాజశేఖర్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపప్పూరు :** టిడిపి నాయకులు చేపట్టిన బంద్‌కు మండలంలో సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాలను మూసివేశారు.

**శింగనమల :** ద్విసభ్య కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు టిడిపి నాయకులు మండల కేంద్రంలోని దర్గా నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు టిడిపి నాయకులను అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు దేగల కృష్ణమూర్తి, గోరంట్ల మారుతీనాయుడు, శ్రీనివాసులు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్, పెద్ద నాగముని, వడ్డే నాగభూషణ, బండి వెంకటనారాయణ, శంకర్, దేగల శ్రీనివాసులు, రాజు, కొయ్యగూర పెద్దన్న, దాల్ వీరనారాయణ, మొండిపోగుల ఎర్రిస్వామి, నారాయణస్వామి, చిక్కాల చంద్రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మనహాల్ :** టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి అధ్యక్షతన మండలంలోని దేవగిరి క్రాస్‌లో బళ్లారి-కణేకల్ ప్రధాన రహదారిపై టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, బొమ్మనహాల్ అనిల్, ఉద్దేహాళ్ నవీన్, సంగప్ప, మాజీ సర్పంచి కేశప్ప, దేవగిరి అప్పారావు, మాజీ సర్పంచి సులోమం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**గుత్తి :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి చేపట్టిన బంద్ గుత్తిలో సోమవారం పాక్షికంగా ముగిసింది. ఇందులో భాగంగా మండలంలోని ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అయితే మరి కొంతమంది నాయకులు జాతీయ బ్యాంకులను బంద్ చేయించారు. పట్టణంలోని గాంధీచౌక్ వద్ద రాస్తారోకో చేస్తుండగా సిఐ ఎం.వెంకటరామిరెడ్డి అడ్డుకున్నారు. టిడిపి జిల్లా నాయకుడు శ్రీకాంత్‌చౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి నెట్టికంటయ్య, సాంబశివ యాదవ్, కొత్తపేట సూరి, బెస్త పురుషోత్తం, గోవర్ధన్‌గౌడ్, హిమాంవలిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అలాగే మండలంలోని బేతాపల్లి, తొండపాడు, టీ కొత్తపల్లి, లచ్చానుపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించారు. సమాచారం తెలుసుకున్న సీఐ కానిస్టేబుళ్లతో బందోబస్తు ఏర్పాటు చేసి పాఠశాలలను కొనసాగించారు. ఆర్టీసీ బస్సులు, ప్రయివేట్ వాహనాలు యథాతథంగా తిరిగాయి. ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో సర్పంచి భరత్‌కుమార్, టిడిపి నాయకులు బర్దివలి, వీరేష్, మోడే శ్రీనివాస్ యాదవ్, ఎస్ఎం.బాషా, కోనంకి కృష్ణ, మహమ్మద్ అలీ, కేశవనాయుడు, శ్రీనివాస్ చౌదరి, సుధాకర్ నాయుడు, కృష్ణ, అగ్గి రాముడు ఉన్నారు.

**పుట్లూరు :** మండలవ్యాప్తంగా టిడిపి నాయకులు బంద్ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు దుకాణాలను మూయించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, మండల కన్వీనర్ బాల రంగయ్య, విజయ్‌కుమార్‌నాయుడు, ఆదినారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట్‌రెడ్డి, రవికుమార్‌నాయుడు, చంద్ర, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో ఆందోళన చేస్తున్న టిడిపి, జనసేన, సిపిఐ నాయకులు

**నార్పల :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి జిల్లా నాయకులు వెంకట నరసరానాయుడు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని గూగూడు రోడ్డులో బంద్ చేపట్టారు. వీరికి జనసేన, వామపక్ష నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట నరసానాయుడు మాట్లాడుతూ ఎలాంటి మచ్చా లేని చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలన్న దురుద్దేశంతోనే అరెస్టు చేశారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ గంజి కుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్, కలవాయి విశ్వనాథ్‌రెడ్డి, షేక్ రహంతుల్లా, పొన్నా తోట రామయ్య, ప్రవీణ్‌కుమార్, నరసింహులు, అమీర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు. కాగా అరెస్ట్ అయిన టిడిపి నాయకులు, కార్యకర్తలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పరామర్శించారు.

**రాయదుర్గం :** టిడిపి బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా 40 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలను సోమవారం అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు పూల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కార్యదర్శి ఇనాయత్ బాషా, మండల కన్వీనర్ కురువ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, రాష్ట్ర టెక్స్‌టైల్స్ మాజీ డైరెక్టర్ టంకశాల హనుమంతు, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ వెంకటేశులు, సిపిఎం నాయకులు బి.మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, పట్టణ కార్యదర్శి కోట్రేష్, జనసేన రాయదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరేగౌడ్ర మంజునాథ్‌గౌడ్, ఎఐవైఎఫ్ నాయకుడు కుమార్‌నాయక్, తదితరులు ఉన్నారు.

**డి.హీరేహాల్ :** రాబోవు ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని టిడిపి మండల కన్వీనర్ హనుమంతురెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సోమవారం మండలంలో బంద్ చేపట్టిన టిడిపి నాయకులను సోమవారం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత సొంత పూచీకత్తుతో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మకాశి వెంకటేశులు, గచ్చి మోహన్, వెంకటేశులు, దేవా, తిప్పేస్వామి, గోవిందరెడ్డి, బసవ, తదితరులు పాల్గొన్నారు.

**బెలుగుప్ప :** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మండలంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఇందులో భాగంగా కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య ఆధ్వర్యంలో హైవే రోడ్డుపై టైర్లకు నిప్పంటించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాధాకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి నరిగన్న, ఆవులన్న సర్పంచి రాము, జయప్ప, వెంకటనాయుడు, కెంచరాముడు, బాలాజీ, హేమనాథ్, రాజన్న, దుద్దకుంట తిమ్మప్ప, రమేష్, త్రివేదినాయుడు, వెంకటేశ్వర్లు, వేదమూర్తి, ప్రతాపరెడ్డి, తిప్పేస్వామి, శ్రీరాములు, నారాయణస్వామి, ఖాదర్, కుమార్ తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బుక్కరాయసముద్రంలో ర్యాలీగా వెళ్తున్న టిడిపి నాయకులు

పుట్లూరులో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మాట్లాడుతున్న అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జె.ఎల్.మురళీధర్

## సచివాలయం తనిఖీ

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

**పుట్లూరు :** మండల పరిధిలోని మడ్డిపల్లి సచివాలయాన్ని ఎంపిడిఒ యోగానందరెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా, జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లోకి చేర్పించాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాకాకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్యశిబిరం

**ఉరవకొండ :** విడపనకల్ మండల పరిధిలోని హావలిగి గ్రామంలో మంగళవారం ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచి గీతమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జిఆర్ బిఎస్, ఈసిజి, బిపి, టుడి ఏకో తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒకవేళ గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోనే ప్రజలందరితోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈక్రాప్ బుకింగ్ పరిశీలన

**అనంతపురం :** కందుకూరు, ఇటుకలపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన పొలాల్లో చేపట్టిన ఈక్రాప్ బుకింగ్‌ను అనంతపురం వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకులు ఎం.రవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కంది, వేరుశనగ, ఆముదం పంటలను పరిశీలించి పంట నమోదు తీరును పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వ్యవసాయ అధికారిణి శశికళ, వ్యవసాయ విస్తరణ అధికారి మురళి, ఆర్‌బికె అసిస్టెంట్లు హేమ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్ బుకింగ్ వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎం.రవి

## బొలిశెట్టి రాముకు పిహెచ్‌డి

**అనంతపురం :** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న బొలిశెట్టి రాము శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం నుంచి సోమవారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ సుధాకర్‌బాబు పర్యవేక్షణలో సింథసిస్, క్యారెక్టరైజేషన్ అండ్ బయలాజికల్ ఎవల్యూయేషన్ ఆఫ్ న్యూ స్కిప్ బేస్ మెటల్ -కాంప్లెక్సెస్' అనే అంశంపై థీసిస్‌ను డాక్టరేట్ పట్టాను ప్రకటించారు. దీంతో తోటి అధ్యాపకులు, సహ పరిశోధకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**అనంతపురం :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వైస్‌ఛాన్స్‌లర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉట్టి కొట్టేందుకు శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న చిన్నారులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో యూనివర్శటీ కమిటీ ఛైర్మన్ జైపాల్‌యాదవ్, సభ్యులు రవి, అమర్‌యాదవ్, చెనయ్య, ఈసీ మెంబర్ ముని రామయ్య, బీసీ నాయకులు రమేష్‌గౌడ్, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్, రాజశేఖర్‌యాదవ్, ధనుంజయ్‌యాదవ్, నల్లప్పయాదవ్, నరసింహులు యాదవ్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎస్‌కెయు సిబ్బంది

## రాప్తాడు ఇఒఆర్‌డిగా నరసింహారెడ్డి

**అనంతపురం :** అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న నరసింహారెడ్డి పదోన్నతిపై రాప్తాడు ఇఒఆర్‌డిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఎంపిడిఒ సొలమాన్‌రాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అంతేగాకుండా ప్రజలకు జవాబుదారిగా ఉంటానన్నారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌రెడ్డి నూతన ఇఒఆర్‌డికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యూజీ సిలబస్‌ను రూపకల్పన చేయండి

### ఎస్‌కెయు ఉపకులపతి మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి

**అనంతపురం :** నూతన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా యూజీ సిలబస్‌లో రూపకల్పన చేయాలని శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ ఉపకులపతి రామకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక వర్శిటీ పాలిమర్ సైన్స్ సెమినార్ హాల్‌లో యూజీ బోర్డు ఆఫ్ స్టడీస్‌పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌కెయు పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నూతన సిలబస్ రూపకల్పన చేయాలని బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్లు, సభ్యులకు సూచించారు. ప్రధానంగా యూజీ మైనర్, మేజర్ సబ్జెక్ట్, హానర్స్, రీసెర్చ్ సబ్జెక్ట్‌లకు నూతన సిలబస్ రూపకల్పన ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌కెయు పరిధిలోని కళాశాలకు సంబంధించిన బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్లు, ఎస్‌కెయు సిడిసి డీన్ కె.రామగోపాల్, తదితరులు తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్‌కెయు ఉపకులపతి రామకృష్ణారెడ్డి

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**ఉరవకొండ :** విడపనకల్ మండలం ఎన్.తిమ్మాపురం గ్రామంలో ఆధునీకరించిన శివాలయంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కరణం భీమిరెడ్డి, హంపయ్య, రామాంజనేయులు, శివారెడ్డి, ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**యాడికి :** మండల కేంద్రానికి చెందిన బెస్త నాగార్జున (35) సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే కొద్ది సేపటికి గమనించిన స్థానికులు చూసేలోగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఇకపోతే నాగార్జున చేతికి గాయం కావడంతో పని మానేసి ఇంటి వద్ద ఉండేవాడు. ఈనేపథ్యంలో జీవితంపై విరక్తి చెందిన నాగార్జున ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంబటి గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ'

### ఎమ్మెల్యే పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి

**ప్రజాశక్తి-పెద్దపప్పూరు**

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలం పరిధిలోని సింగనగుట్టపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుని అక్కడక్కడికే పరిష్కరిస్తూ ప్రజల కళ్లల్లో ఆనందం చూస్తుంటే సంతృప్తిగా ఉందన్నారు. మరోసారి సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే జగన్‌ను మరోసారి సిఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామ్మూర్తిరెడ్డి, అశ్వర్థం నారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి అనిల్‌కుమార్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, రంగేష్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ, గార్లదిన్నె సింగిల్‌విండో అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, రాంబాబు, కో ఆప్షన్ నెంబర్ హాజీవలి, గంగన్న, గంగరాజు, లక్ష్మీరెడ్డి, నారాయణరెడ్డి, రామ్మోహన్, కళావతి, వరదాయపల్లి శివారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్ వసీం

## 'బాబు' అరెస్టులో ప్రభుత్వ జోక్యం లేదు

### మేయర్ మహమ్మద్ వసీం

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టులో ప్రభుత్వ జోక్యం లేదని మేయర్ మహమ్మద్ వసీం స్పష్టం చేశారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రూ.371కోట్లు అవినీతి జరిగిందన్నారు. ఇందులో చంద్రబాబు ప్రమేయం ఉన్నట్లు తేలడంతోనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఒకవేళ సిఎం జగన్ కక్షసాధింపు చర్యలకు పాల్పడి ఉంటే చంద్రబాబు ప్రాజెక్టుల యాత్ర, నారా లోకేష్ యువగళం పాదయాత్ర, బాదుడేబాదుడు, మహిళా శక్తి, బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీతోపాటు పవన్‌కల్యాణ్ వారాహి యాత్ర ప్రశాంతంగా చేసే వారా.. అని ప్రశ్నించారు. ఇప్పుడు చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే చట్టానికి దొరికిపోయి జైలుకు వెళ్లారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఏమాత్రం సంబంధం లేదన్నారు. 40 ఏళ్లకుపైగా రాజకీయంలో ఉంటూ 14ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఇప్పటి దాకా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినా వ్యవస్థల్లోని కొందరి సహకారంతో బయటపడ్డారన్నారు. ఇప్పటికైనా టీడీపీ, ఇతర పార్టీల నేతలు ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఇషాక్, కమల్‌భూషణ్, వైసిపి నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఖాజా, మధు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బంద్‌కు ప్రజా మద్దతు కరువు

### మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ప్రజాశక్తి-ఉరవకొండ**

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

చంద్రబాబును అరెస్టు చేసిన నేపథ్యంలో టిడిపి ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు ప్రజల నుంచి మద్దతు పూర్తిగా కరువైందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం వజ్రకరూరు మండల కేంద్రంలో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దేశంలోనే అతిపెద్ద అవినీతి పరుడని ఆరోపించారు. టిడిపి బంద్‌కు ప్రజల నుంచి మద్దతు కరువైందంటే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ప్రజలు మద్దతిచ్చినట్లుగా గుర్తించాలన్నారు. జగన్ ప్రభుత్వం చాలా ధైర్యంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. చంద్రబాబుపై కక్షసాధించే అవసరం తమ ప్రభుత్వానికి లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అవినీతి జరిగిందని సీఐడీ అధికారులు నిర్ధారించుకున్న తర్వాతనే అరెస్టు చేశారన్నారు. అదేవిధంగా న్యాయస్థానంలో సుదీర్ఘ వాదనలు విన్న తర్వాత ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని భావించి కోర్టు రిమాండ్ విధించిందన్నారు. ఒకవైపు అన్ని సాక్ష్యాలు ఉన్నాయని కోర్టు రిమాండ్ విధిస్తే టిడిపి బంద్‌కు పిలునివ్వడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబును సీఐడీ పోలీసులు అరెస్టు చేసినప్పటి నుంచి కోర్టు రిమాండ్ విధించే వరకూ ఎల్లో మీడియా ప్రపంచంలో ఎదో జరగరాని ఘోరం జరిగినట్లు వార్తలు రాస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, నాయకులు వెంకటరెడ్డి, ఉస్మాన్, రామకృష్ణ, తేజేశ్వర్‌రెడ్డి, అమర్నాథ్, ప్యాపిలి కిష్ట, భీమప్ప, ప్యాపిలి వీరా, రఘుపతి, రామాంజనేయులు, కిస్టప్ప, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONORABLE
Ist ADDL. JUNIOR CIVIL JUDGE,
ANANTHAPURAMU.
I.A. No.270/2021 in O.S.No.1108/2021

Between:
Mrs. Chinthaguntla Moksha Sudeshwari
...PETITIONER /PLAINTIFF
AND
Purewinn Agro Pvt. Ltd., rep By. its Managing Director M.C. Ravi
...RESPONDENT/DEFENDANT

NOTICE TO RESPONDENT DEFENDANT

To,
Purwinn Agro Pvt., Ltd., rep by its Managing Director M.C. Ravi, S/o Late M.C.Chengappa, aged about 42 years, Hindu, business, "Peoples Grand Mart" under the caption of "Pure Organic Products Available", D.No.6-2423-4, Vs Enclave, NH Bypass Road, Ananthapuramu-515004, Native of Gangavaram, Palamaneru Mandal, Chittoor District.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు నందు 14/09/2023వ తేది వాయిదా ఉన్నది. కావున పై తేది రోజు ఉదయం 10:30 గంటలకు స్వతహాగా కానీ వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షము నందు తీర్మానించెదరు.

వాయిదా తేది:14/09/2023

(By Court Order)
L.Prabhakar Reddy
Advocate, Anantapuramu

IN THE COURT OF THE VIIth. ADDL. DISTRICT JUDGE : CUM : MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL :: KURNOOL
M.V.O.P.NO.391/2021.

1. L.Varun Tej.M/G.P.Padmavathi. Petitioners

VERSUS

1. ShaikashavaliMajeed
2. M/SHDFC ERGO General Insurance Co.Ltd
3. Shaik Asudullah. And 2 Others.
…Respondents.

Respondent No. 3
3. Shaik Asudullah , S/o Late Shaik Mahaboob, Muslim, Major, Driver of the Car, Bearing No.KA 53MD 0167, R/o. H.NO.10/67-a, Anjuman Street,Guntakal Town, Anantapur, Dist.

Where as the petitioners has filed said case against you both for compensation under M.V. Act. If you have any objections for the same may appear either in person or through advocate on 18-09-2023 at 10-30 A.M. before the said court, failing which the matter will be decided in your absence.

Sri.B.Sudheer,
Smt.B.Sunkulamma,
Advocates for petitioner,
KurnoolDist. A.P.
Cell No. 8522097197